# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12గురువారం 19 సెప్టెంబర్2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రాంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## 21న ఢిల్లీ కొత్త సీఎంగా అతిషి ప్రమాణస్వీకారం

**ప్రజా గొంతుక డెస్క్**



ఢిల్లీ కొత్త సీఎంగా మంత్రి అతిషి ప్రమాణస్వీకారం 21నఉండే అవకాశాలున్నాయి. ప్రమాణస్వీకార తేదీని అతిషి లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వీకే సక్సేనాకు అందజేసిన లేఖలో తెలపలేదు. అయితే ఎల్జీ మాత్రం 21న అతిషి ప్రమాణస్వీకారాన్ని ప్రతిపాదిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమాచారమందించారు.మాజీ సీఎం అరవింద్ కేజీవాల్ రాజీనామాతో పాటు అతిషి అందించిన ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఎల్జీ రాష్ట్రపతికి పంపించారు. ఈ సందర్భంగా అతిషి ప్రమాణస్వీకారం 21న ప్రతిపాదించారు.మాజీ సీఎం అరవింద్ కేజీవాల్ రాజీనామాతో పాటు అతిషి అందించిన ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఎల్జీ రాష్ట్రపతికి పంపించారు. ఈ సందర్భంగా అతిషి ప్రమాణస్వీకారం 21న ఎల్జీ ప్రతిపాదించారు. అయితే అతిషి ఒక్కరే ప్రమాణస్వీకారం చేస్తారా లేదా కేబినెట్ మంత్రులు ఎవరైనా ఆమెతో ప్రమాణస్వీకారం చేస్తారా అనేదానిపై ఇప్పటికీ స్పష్టత లేదు కాగా, అరవింద్ కేజీవాల్ తన రాజీనామా లేఖలో ఎల్జీకి కాకుండా రాష్ట్రపతిని ఉద్దేశించి ఒకే ఒక వ్యాఖ్యంలో రాశారు. లేఖ అందించడానికి మాత్రం కేజీవాల్ స్వయంగా ఎల్జీ వద్దకు వెళ్లి అందిచడం గమనార్హం.

## ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దిన పీవీ, మన్మోహన్ సింగ్



### ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తాం..

**ప్రజా గొంతుక డెస్క్**

పీవీ నర్సింహరావు ప్రధానమంత్రి అయ్యాకపారిశ్రామిక విధానంలో అనేక మార్పులు తెచ్చారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రపంచంతో మనం పోటీ పడేలా విధివిధానాలు మార్చారని తెలిపారు. నేడు మనం ప్రపంచంతో పోటీ పడుతున్నామంటే పీవీ, మన్మోహన్సింగ్ కారణమని అన్నారు .ఎమ్ఎస్ఎమ్ పాలసీ-2024ను సీఎం రేవత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్రులు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సృష్టించేందుకే ఈ కార్యక్రమమని తెలిపారు. పాలసీ లేకుంటే ఏ ప్రభుత్వం నడవదని.. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు ఎమ్ఎస్ఎమ్ఎ పాలసీ తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. వ్యాపార విస్తరణను మరింత సరళీ కృతం చేసేందుకు ఈకొత్తపాలసీఉపయోగపడుతుందన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన ఇన్సెంటీవల్ హామీలను మేము నెరవేరుస్తామని సీఎం వెల్లడించారు. చిన్న గ్రామాలుగ ఉన్న మాదాపూర్, కొండాపూర్ ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందాయని.. ఐటీ, ఫార్మ రంగాల్లోమనందూసుకుపోతున్నామన్నారు. మంచి పనులు ఎవరూ చేసినా కొనసాగిస్తాం. అందులో సందేహం లేదని తెలిపారు.పట్టాలు పొందిన విద్యార్థులకు ఉద్యోగాలు రావడం లేదు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్లు.. నైపుణ్యాలు ఉండటం లేదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. టాటా ఇండస్ట్రీస్తో మాట్లాడి రూ, 2400 కోట్లు ఐటీఐలను అభివృద్ధి చేస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహీంద్రాను వీసీగా నియమించాం. సాంకేతిక నైపుణ్యం లోపించిన వారికి ఉద్యోగాలు రావడం లేదు. యువతలో సాంకేతిక నైపుణ్యం పెంచితే ఉద్యోగాలు వస్తాయి.వ్యవసాయం సంక్షోభంలో ఉంది. వ్యవసాయాన్ని ఎవరూ వదలద్దు.వ్యవసాయం మన సంస్కృతి. రైతులను రుణాల నుంచి విముక్తికల్పించాం. గతంలో కృష్ణా గుంటూరులో ఒక ఎకరం అమ్మితేహైదరాబాద్లో 10 ఎకరాలు వచ్చేవి. ఇప్పుడు హైదరాబాద్లో 1ఎకరం అమ్మితే గుంటూరులో 100 ఎకరాలు కొనొచ్చు. మూసీఅంటే మురికి కూపం కాదు అని నిరూపిస్తాం. మూసీని పర్యాటకప్రాంతంగా తీర్చిదిద్దుతాం. ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తాం. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. విద్యార్థులకు బట్టలుకుట్టే బాధ్యత కూడా మహిళలకే ఇచ్చాం' అని తెలిపారు.



## బిఆర్ఎస్ ఆఫీసును కూల్చి వేయండి

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ పార్టీకిఎదురుదెబ్బ తగిలింది. నల్లగొండలో బీఆర్ఎస్ ఆఫీసును కూల్చివేయాలని కోర్టు ఆదేశించింది. 15 రోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును కూల్చేయాలని ఆదేశాలు జారీ చేసింది.అయితే, నల్లగొండలో బీఆర్ఎస్ ఆఫీసుకు మున్సిపల్ పర్మిషన్ లేదని దాన్ని కూల్చివేయాలని మంత్రి కోమటిరెడ్డి అధికారు ఆదేశించారునల్లగొండలో బీఆర్ఎస్ ఆఫీసుకు మున్సిపల్ పర్మిషన్ లేదని దాన్ని కూల్చివేయాలని మంత్రి కోమటిరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కోర్టును ఆశ్రయించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఆఫీసు రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖను ఆదేశాలు ఇవ్వాలని పార్టీ నేతలు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై నేడు విచారణ జరిగింది. ఇక, వాదనల సందర్భంగా కోర్టు.. అక్కడ ఆఫీస్ కట్టకముందే అనుమతి తీసుకోవాలి కదా. ఆఫీసు కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని ప్రశ్నించింది. పార్టీ ఆఫీసు నిర్మాణం చట్ట ఉల్లంఘనే అవుతుంది. కార్యాలయం నిర్మాణంలో చట్ట ఉల్లంఘనకు పాల్పడ్డారని వ్యాఖ్యానించింది. అనంతరం, నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ను 15 రోజుల్లో కూల్చివేయాలని హైకోర్టు ఆదేశించింది

## రూ.99కే నాణ్యమైన మద్యం

**ప్రజా గొంతుక డెస్క్**



నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో.. కీలక నిర్ణయాలను తీసుకున్నారు. నూతన మద్యం విధానానికి ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్.. నాణ్యమైన మద్యం బ్రాండ్లను రాష్ట్రంలో అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది.ఏపీ కేబినెట్ భేటీ ముగిసింది. సచివాలయం వేదికగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో కొత్త లిక్కర్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. సరసమైన ధరకే నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని మంత్రిమండలి నిర్ణయించింది. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలానే ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నూతన మద్యం పాలసీలో రూ99కే 180 ఎం ఎల్ క్వాలిటీ లిక్కర్ ఇస్తున్నట్లు మంత్రి పార్థసారధి తెలిపారు. అన్ని ప్రముఖ బ్రాండ్లు అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. కొత్త మద్యం షాపులకు దరఖాస్తు రుసుము రూ 2లక్షలు అని వెల్లడించారు. లాటరీ పద్ధతిలో కొత్త మద్యం షాపులకు లైసెన్సు ఇస్తామన్నారు. మద్యం షాపుల పనివేళలు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. కల్లు గీత కులాలకు మద్యం షాపుల లైసెన్సుల్లో 10 శాతం రిజర్వేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది..

**ప్రజా గొంతుక డెస్క్**



తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో వైఎస్ జగన్మోహన్రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ భేటీలో నెల్లూరు, పల్నాడు జిల్లాల నేతలతో పాటు ఇతర జిల్లాల నేతలు కూడా పాల్గొన్నారు. తాజా రాజకీయ పరిణామాలపై నేతలతో వైఎస్ జగన్ చర్చించారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వరద బాధితులకు అండగా నేను ఉన్నానంటూ పులివెందులకు చెందిన చిన్నారి వర్ణిక ముందుకొచ్చింది. తాను దాచుకున్న పాకెట్మనీని వరద బాధితుల కోసం వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ను కలిసి అందజేసింది. తాన బాబాయితో వచ్చిన విద్యార్థిని వరద బాధితుల కోసం రూ.72,500 ఆర్థిక సాయాన్ని అందించింది.

## వన్ నేషన్- వన్ ఎలక్షన్

**ప్రజా గొంతుక డెస్క్**

కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. వన్ నేషన్- వన్ ఎలక్షన్‌కు కేంద్ర మంత్రి వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రామ్ నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికకు కేబినెట్ ఆమోదం తెలిపింది.శీతాకాలం పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనుంది. ఈ నివేదికలో ఇచ్చిన సూచనల మేరకు తొలి దశగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగిన 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించాలని కమిటీ సిఫార్సు చేసింది. దీంతో దేశం మొత్తం నిర్ణీత వ్యవధిలో అన్ని స్థాయిల్లో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలు%ా% ఆంధ్ర ప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశాలో ఒకేసారి లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు జరగగా%ా% మిగతా రాష్ట్రాల్లో ఒకేసారి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరగడం లేదు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అది పండుగ వాతావరణాన్ని తీసుకొస్తుంది.




ప్రజా గొంతుక



# నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు కొనసాగుతున్న స్వల్ప వరద

(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబరు18:నాగార్జున సాగర్ నియోజక వర్గం) షేక్ షాకీర్



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు కొనసాగుతున్న స్వల్ప వరదల 2 క్రస్ట్ గేట్లు ఎత్తి వేత (2గేట్లు 8ఫీట్లు) ఇన్ ఫ్లో %ట% అవుట్ ఫ్లో : 71331 క్యూసెక్కులుపూర్తిస్థాయి నీటిమట్టం: 590.00 అడుగులు ప్రస్తుత నీటి మట్టం: 589.90అడుగులు పూర్తిస్థాయి నీటి నిల్వసామర్థ్యం: 312.0450టీఎంసీలు ప్రస్తుత నీటి నిల్వ: 311.7462టీఎంసీలు కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి.

# ఘనంగా చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ 53వ జన్మదినం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టాఫర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చడానికి ఉద్యమకారులకు .ప్రభుత్వానికి .వారధిగా నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆయురారోగ్యాలతో ఉండి ఉద్యమకారుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, సీనియర్ నాయకులు శీలం స్వామి, గంధమల్ల బాలయ్య, మంటి రమేష్, ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, కన్నేకంటి శ్రీనివాసాచారి ఐటిపాముల పుష్ప. మంటి లింగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన.పాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి హాస్పిటల్ ల్లో ఉన్న వసతులను అలాగే హాస్పిటల్లో ఉన్న సిబ్బంది పని తీరుని సమీక్షించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.అనంతరం పేషంట్లతో మాట్లాడి పేషెంట్ల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిబ్బంది కి ఎటు వంటి సదుపాయలు కావాలన్నా తాను చూసుకుంటా అని కాని ప్రజలకు మాత్రం మెరుగైన వైద్యం అందించాలని సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న తరుణంలో ఆశ వర్కర్లను అప్రమత్తం చేస్తూ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యం కాపాడేలా చర్యలు చెప్పటాలని వైద్య సిబందికి తెలియజేయండం జరిగింది. వైద్య సిబ్బంది ఆరోగ్య కేంద్రం లో పలు వసతులు ఏర్పాటు చేయాలని పాయం దృష్టికి తీసుకురాగా తక్షణమే,జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి పరిష్కరించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ కార్యక్రమం లో వైద్య అధికారులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెనుకుల రిత్విక ప్రమాదవశాత్తు మృతి చెందగా “ఆర్థిక సహాయం”

కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేసిన
నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కో-ఆర్డినేటర్ సౌరం అభిలాష్
వరంగల్, సెప్టెంబర్ 18 (ప్రజా గొంతుక):



వర్ధన్నపేట నియోజకవర్గం ఏనుమాముల గ్రామంలో తేది 14-09-2024 శనివారం పెనుకుల రాజు స్రవంతి కూతురు రిత్విక ప్రమాదవశాత్తు వేడి నీరు పడడంతో మృతి చెందడం జరిగింది. బుధవారం నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా కో-ఆర్డినేటర్ సౌరం అభిలాష్ రాజు స్రవంతిల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సాహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సౌరం చిన్నయ్య, సౌరం మాణిక్యం, ఇల్లందుల లాజర్, సౌరం ప్రభాకర్, సౌరం అభిషేకం, జన్ను విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సి.యం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి:

# ఎమ్మెల్సీ కోటిరెడ్డి



(ప్రజా గొంతుక న్యూస్):సెప్టెంబర్18 నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి:: షేక్ షాకీర్

సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం పరిధిలోనీ పలు గ్రామాల లబ్ది దారులకు చెక్కుల పంపిణీ.పలు మండలాలకు చెందిన18 మంది లబ్ధిదారులకు 4,29,500 /- లక్షల రూపాయల విలువగల చెక్కుల పంపిణీ.. మిర్యాలగూడ పట్టణం లోని వారి క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలోన్యాయవాది ఉన్నం సత్యనారాయణ,5వ వార్డ్ బి.ఆర్.యస్ ఇన్చార్జి సంతోష్ రెడ్డి,పల్లేటి భిక్షం,మర్రి గూడెం తాజా మాజీసర్పంచ్ శ్రీనివాస్,లబ్దిదారులు,

బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మారని వైద్యులు మరియు సిబ్బంది తీరు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.భద్రాచలంలో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు క్షయ వ్యాధి నివారణ కేంద్రం లో మారని వైద్యులు సిబ్బంది పనితీరు.సమయపాలన పాటించని వైద్యులు మరియు సిబ్బంది తీరు వల్ల ఇబ్బంది పడుతున్న పేషెంట్లు.ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉండాలి కానీ ఇక్కడ మాత్రం ఉదయం 10.11 గంటలకు కూడా వైద్యులు సిబ్బంది రాకుండా ఉంటున్నారు.వచ్చిన మధ్యాహ్నం రెండు గంటలకే వెళ్ళిపోతున్న వైనం.దీనివలన దూర ప్రాంతాల నుంచి వచ్చే పేషెంట్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రాచలంలో ఉన్న క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో వైద్యులు సిబ్బంది పని తీరుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సలసల కాగుతున్న వంట నూనెలు




ప్రజా గొంతుక న్యూస్/మంథని/సెప్టెంబర్ 18

పండగలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు షాకిచ్చింది కేంద్ర ప్రభుత్వం. వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20శాతం పెంచింది. దీంతో సన్ ఫ్లవర్, సోయాబీన్, రిఫైన్డ్ పామాయిల్ పై ఇంపోర్ట్ టాక్స్ 12.5శాతం నుంచి 32.5శాతానికి చేరుకుంది. దేశంలో నూనె గింజల ధరలు క్షీణిస్తున్న నేపథ్యం లో రైతులను ఆదుకునేం దుకు ఈ నిర్ణయం తీసుకు న్నట్లు కేంద్రం తెలిపింది. అయితే దిగుమతి సుంకం పెంపుతో వంట నూనెల ధరలు భారీగా పెరిగాయి. మొత్తానికి ముడి నూనెలపై సుంకం 5.5శాతం నుంచి 27.5 శాతానికి రిఫైన్డ్ ఆయిల్స్ పై సుంకం 13.75 శాతం నుంచి 35.75శాతం పెరిగింది. 20శాతం దిగు మతి సుంకం పెరగడంతో అన్ని రకాల నూనెలు 15 నుంచి 20 రూపాయల వరకు ఒక్కసారిగా పెరిగాయి. పామాయిల్ ధరరూ. 100 నుంచి 115 వరకు పెరి గింది. సన్ ఫ్లవర్ అయిల్ 115 నుంచి 130 వరకు, పల్లీ నూనె రూ. 155 నుంచి 170 వరకు పెరిగింది. పూజలకు ఉపయోగించే నూనెలను కూడా భారీగా పెంచింది. 110 నుంచి 125 వరకు చేరాయి. ఇక ఇదే అదునుగా భావించిన కొంతమంది వ్యాపారులు బ్లాక్ మార్కెటింగ్ చేస్తు న్నారు. స్టాక్ లేదంటూ బోర్డులు పెట్టి అధిక ధర లకు అమ్ముకుంటున్నారు. పాత స్టాక్ ను కూడా అధిక ధరలకు అమ్ముతున్నట్టు సమాచారం. కేవలం రెండు రోజుల్లోనే లీటర్ నూనె ధర రూ. 20 పెరగడంతో వినియోగదారులు షాక్ అవుతున్నారు. ప్రభుత్వం స్పందించి ధరలు తగ్గించేం దుకు చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు. సామాన్య ప్రజానీకం..

# గురుకుల పాఠశాలలో విద్యార్థుల మిస్సింగ్ కలకలం

(ప్రజా గొంతుక న్యూస్)సెప్టెంబర్18 :
షేక్ షాకీర్ ::దేవరకొండ// నల్లగొండ జిల్లా




నల్లగొండ జిల్లా దేవరకొండ మైనారిటీ గురుకుల పాఠశాలలో ముగ్గురు విద్యార్థుల మిస్సింగ్ కలకలం రేపుతోంది. మంగళవారం నుంచి ముగ్గురు విద్యార్థులు కనిపించకుండా పోవడంతో పిల్లల తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది ఆందోళనలో చెందుతున్నారు.ఈ మేరకు ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించిన తూప్రాన్ డిఎస్పి



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 18:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామంలో తూప్రాన్ డీస్పీ వెంకటరెడ్డి, శివంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి పర్యటించరు. మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేయడంతో దళిత సంఘాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి చేరుకున్న అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి నిందితులను అరెస్ట్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘ నేతలు తదితరులు వున్నారు.

## అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు

# మానుకోవాలి-దండెంపల్లి సత్తయ్య

(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 18: నల్గొండ జిల్లా ప్రతినిధి :షేక్ షాకీర్

ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండాలోని మూడవ తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని 2024 జులై 19న హైదరాబాదు సచివాలయంలో విద్యావేత్తలు,విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిర్ణయం ఐసిడిఎస్ కు నష్టమని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జూలై 21న యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని భావించడం సరికాదని అన్నారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశు మరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, స్కూలు మానివేసే పిల్లల సంఖ్యను తగ్గించడం లక్ష్యమని గుర్తు చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని ప్రైవేటీకరణ చేస్తూ 2020లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గర్భిణీ ,బాలింతలు ,చిన్న పిల్లలు,కౌమార బాలికలకు నష్టం కలిగించే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు .

ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ ) నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత ,కార్యదర్శి కే.సముద్రమ్మ, ఉపాధ్యక్షురాలు పాదూరి లక్ష్మి, రాజేశ్వరి,అరుణ జ్యోతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి, తదితరులు పాల్గొన్నారు



# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో "మేయర్ పక్షపాత వైఖరి"

ప్రజా నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన
వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్, సెప్టెంబర్ 18 (ప్రజా గొంతుక):ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యంతో పాటు మేయర్ గుండు సుధారాణి పక్షపాత వైఖరి అవలంబించడం సరైందికాదని వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో జరిగిన ప్రజా నిరసన దీక్షకు సంఘీభావం తెలిపి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. 40వ డివిజన్ లో ప్రజలకు మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి ప్రజలకు సమస్యలు పరిష్కరించే వరకు ప్రజలతో వెన్ను తట్టి ఉంటామన్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ.. ప్రజా నిరసన దీక్షను సందర్శించి వారు సంఘీభావం తెలిపి రాజకీయాలకతీతంగా 40 డివిజన్ లలో ఎటువంటి కార్యక్రమం చేపట్టిన నా మద్దతు ఉంటుందని నేటి ప్రభుత్వానికి ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారని అన్నారు. అన్ని డివిజన్ లోని కార్పొరేటర్లందరిని సమానముగా మేయర్ చూసుకోవాలన్నారు. వరంగల్ మహానగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్ మాట్లాడుతూ.. డివిజన్ల లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత మేయర్ అధికారులపై ఉందని వారు పట్టించుకోకపోవడం వలననే ప్రజలు రోడ్డు లు ఎక్కి ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ.. డివిజన్ లోని అనేక సమస్యలు పరిష్కరించాలని ఎన్నో మార్లు మేయర్ కు కమిషనర్ కు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చినా కనీసం సమస్యలను అడిగి తెలుసుకున్న పాపానపోలేదని వాటి పరిష్కారానికి ఏనాడు దృష్టి సారించక మేయర్ పక్షపాత వైఖరి అవలంబిస్తుందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోవడానికి ఏనాడు డివిజన్ లలో పర్యటించలేదని వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ముందు ధర్నా చేసి 13 డిమాండ్లతో వినతిపత్రం ఇచ్చినా ఇప్పటి వరకు స్పందించలేదన్నారు. అందుకే నేడు ప్రజా నిరసన దీక్ష చేయవలసి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే మళ్లీ ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. ఇట్టి ప్రజా నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్లు దిద్ది కుమార స్వామి, ఆవాల రాధికా రెడ్డి, గూగులోతు దివ్య రాణి, రాజు నాయక్, సిపిఎం నాయకులు సింగారపు బాబు, బిజెపి రాష్ట్ర నాయకుడు ఎడ్ల అశోక్ రెడ్డి, పుల్లారావు, తాబేటి వెంకట్ గౌడ్ లతోపాటు స్థానిక నాయకులు ఆకుతోట రాజు, పూజారి విజయ్, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, కుండె రాజు, బొల్లం యాకయ్య, మిర్యాల కుమార స్వామి, దార్ల రాజేశ్వర్, పోలేపాక రాజన్ బాబు, మేకల శరబంధం, పసునూరి రమేష్, మేకల రవి, మంద నవీన్ లు ఉన్నారు. నినాదాలతో దీక్ష శిబిరం దద్దరిలింది.

# పారిశుద్ధ కార్మికులకు మెడికల్ క్యాంపు




ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో.. స్వచ్ఛతహిసేవ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది... బీపీ షుగర్ పరీక్షలు మరియు సీజనల్ వ్యాధుల పరీక్షలు చేయడం జరిగింది.... పరిశుద్ధ కార్మికులు పనిచేసేటప్పుడు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు హ్యాండ్ గ్లౌజులు వేసుకోవడం షూలు వేసుకోవడం.... వ్యాధుల పట్ల అప్రమత్తత గురించి వివరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యులు డాక్టర్ తులసీదాసు, డాక్టర్ కళ్యాణ్, ఎంపీడీవో పుల్లయ్య , ఎం పి ఓ రాజేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాస్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించాలి

# కామారెడ్డి . జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి సెప్టెంబర్ 18.24



విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన, వసతి సౌకర్యాలు అందించాలని, నిరంతర హైజీన్ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల (లింగంపేట్) ను కలెక్టర్ తనిఖీ చేసారు. గురుకులంలోని తరగతి గదులు, డార్మెటరీ, వంటశాల, స్టోర్ రూం, లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ, మంచి విద్యను అభ్యసించాలి, ట్రిపుల్ ఐటి లో సీట్ సాధించే విధంగా విద్య ను అభ్యసించాలి అన్నారు. భోజనం ఎలా వుంది, విద్య బోధన ఎలా వుంది అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని అడిగారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ రావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిని రజిత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ప్రిన్సిపాల్ డా. వనిత, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి(ఎఫ్) జాతీయ కార్యదర్శి,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్

ఇంచార్జ్ ఎలికచ్చెను సాయిబాబా నియామకం

ఐఎన్టియుసి(ఎఫ్) జాతీయ నాయకులు స్వామినాథ్ జైస్వాల్ హసీల్ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.మురహరి బుద్దారం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఐఎన్టియుసి(ఎఫ్) జాతీయ కార్యదర్శి,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ ఎలికచ్చెను సాయిబాబా నియమించినట్లు ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై అత్యంత నమ్మకం తో నాకు ఐఎన్టియుసి(ఎఫ్) కీలకమైన జాతీయ కార్యదర్శి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి గా పదవి బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంట్ ప్రతి పక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సి వేణుగోపాల్, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులకు, ఎంపీ లకు,ఎమ్మెల్సీలకు,ఎమ్మెల్యే లకు,డీసీసీ అధ్యక్షులకు,పార్టీ కోసం అనునిత్యం పాటు పడుతున్న నాయకులకు, కార్యకర్తలకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అప్పగించిన ఈ గొప్ప బాధ్యతలను చిత్తశుద్ధి తో అంకిత భావంతో పని చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తాను. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పని చేస్తున్న కార్మికులు ముఖ్యముగా వలస కార్మికులకు వారు ఎదుర్కొంటున్న సమస్యల పై వారికి 24 గంటలు అందుబాటులో ఉంటూ ఏ సమయంలో పిలిచిన వెంటనే వారికీ సహాయ సహకారాలు అందిస్తూ కార్మికుల కోసం కృషి చేస్తానని తెలిపారు..అదే విధంగా కార్యకర్తలకు,స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు,అనుబంధ సంఘాల నాయకులకు అందుబాటులో వుంటూ పార్టీకి,ప్రభుత్వానికి పని చేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఇంత కాలం తెలంగాణ రాష్ట్ర ఐఎన్టియుసి(ఎఫ్) అధ్యక్షుడు గా పని చేసిన అనుభవం ఉండడంతో ఈ బాధ్యత నాకు అప్పగించినట్లు తెలిపారు.

# ఎవరాపగలరు ఈ కన్నీటిని ఎవరు ఓదార్చగలరు అనిత ను

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి








వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ గ్రామానికి చెందిన తొగరు సారంగపాణి 33 అనారోగ్యంతో రాత్రి నాలుగు గంటల సమయంలో వరంగల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సంఘటన స్థలానికి చేరుకుని భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు చిన్న వయసులో సారంగపాణి మరణించడం కుటుంబానికి తల్లిదండ్రులకు భార్య పిల్లలకు జీవితాంతం దుఃఖాన్ని మిగిల్చాడని భార్య తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బంధువుల ఆరోధన చూసి భావోద్వేగానికి గురయ్యారు పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు వారి తోపాటునెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ చైర్మన్ కొమ్ము రమేష్ యాదవ్, గుంటూక సోమయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కర్ర వెంకటరెడ్డి, కై సంపత్, నివాళులర్పించారుకుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది తల్లి వీరలక్ష్మి , తండ్రి సమ్మయ్య , తమ్ముడు సంపత్, రెండవ తమ్ముడు సురేష్ , చిన్నజివయసులో భర్తను కోల్పోయి నా అనిత ఇద్దరు పిల్లలు 10 సీరీ 8 అక్షర మా నాన్న ఏడని ఏడుస్తున్న పిల్లల చూసి ఊరంతా కన్నీటి పర్యంతమైంది సారంగం ఒక మామూలు రైతు కుటుంబంలో పుట్టి మంచి పేరు తెచ్చుకున్నాడు బిఆర్ఎస్ పార్టీ లో ముఖ్య కార్యకర్తగా కొనసాగుతూ అందరితో సఖ్యతగా మేధులుతూ ఎవరితో ఎలాంటి వివాదాలకు వెళ్లకుండా స్నేహపూర్వకంగా ఉండేవాడిని జ్వరం రావడం వరంగల్ హాస్పిటల్ కి పోవడం చికిత్స పొందుతూ హఠాత్ మరణం మరణ వార్త విన్న గ్రామం తీవ్రతిభ్రాంతికి గురైంది ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రాకూడదు దేవుడా తల్లిదండ్రుల రోదన సారంగం భార్య అనిత గుండెలు బాదుకుంటూ ఏడుస్తుంటే ఎవరాపగలరు ఈ కన్నీటిని ఎవరు ఓదార్చగలరు ఈ బాధనుఇద్దరు చిన్న పిల్లల పట్టుకొని జీవితాంతం దుఃఖాన్ని దిగ మింగుతూ బ్రతకాలి బంధాలు అనుబంధాలు ఏమయ్యాయి ఒక్కసారిగా తెగి పటా పంచలు అయిపోయాయి తల్లిదండ్రులు అన్నదమ్ములు అందరిని వదిలి ఏ లోకానికి పోయావయ్యా సారంగం మళ్లీ ఎప్పుడు కనిపిస్తావు తమ్ముడా సారంగం హైదరాబాదు నుండి ఖమ్మం నుండి వరంగల్ నుండి ఇతర ప్రాంతాల నుండి అనేకమంది స్నేహితులు చివరిసారి నిన్ను చూడడానికి నీ కాడికి చేరుకొని సారంగం ఒకూ సారి మాతో మాట్లాడు అని స్నేహితులు అడుగుతుంటే ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించిందనీ తన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ మళ్లీ తిరిగి రా నేస్తమా నువ్వే మా స్నేహమా అంటూ వీడ్కోలు పలికిన స్నేహితులు బంధు జనం గ్రామస్తులు

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

పెండింగ్ లో ఉన్న డి. ఏ.లను వెంటనే విడుదల చేయాలి
పి.ఆర్.సి. నీ అమలు చేయాలి
టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్
ప్రజా గొంతుక న్యూస్






మహమ్మదాబాద్ సెప్టెంబర్ 18మహమ్మదాబాద్ :సి.పి.ఎస్.విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనిపెండింగ్ లో ఉన్న డి. ఏ.లను వెంటనే విడుదల చేయాలని, పి.ఆర్.సి త్వరగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీ.ఎస్.యు.టీ.ఎఫ్.) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారంగండీడ్, మహ్మదాబాద్ మండలాల్లో పాఠశాలలో సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించి సభ్యత్వం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.పి.ఎస్.విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని చేసేవరకు పోరాటం ఆగదని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని లేదంటే యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఉద్యమం తప్పదని హెచ్చరించారు. చేశారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి గోవిందు,మహ్మదాబాద్ మండల అధ్యక్షులు వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి సాయన్న,మండల కార్యదర్శి కురుమ య్య తదితరులు పాల్గొన్నారు...

# నిర్భయంగా దరఖాస్తు ఇవ్వండి.



మంథని పోలీసుల ప్రకటన
ఇనుములపై మరో కేసు....
ప్రజా గొంతుక న్యూస్/మంథని/సెప్టెంబర్ 18

మంథని కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇనుముల సత్యనారాయణ పై మరో కేసు నమోదయింది మంథని సర్కిల్లో వరుసగా ఇది మూడో కేసు కావడం గమనార్హం. ఈ మేరకు మంథని పోలీసుల కథన ప్రకారం... మంథని పట్టణానికి చెందిన బిరుదు శ్రీనివాస్ సురైయ పల్లెలోని సర్వే నెంబర్ 329 లోని ఇంటి స్థలంలో బిఎస్ బాంక్విట్ హాల్ నిర్మాణం చేసుకుంటున్నాడు. ఈ సమయంలో మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సత్యనారాయణ తన గన్ మెన్ తో వెళ్లి 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు లేనట్లయితే బాంక్విట్ హాల్ నిర్మాణాన్ని అడ్డుకుంటానని హెచ్చరించాడు. ఆ తర్వాత ఇనుముల సత్యనారాయణ అనుచరుడు రవికంటి సతీష్ జోక్యం చేసుకొని బిరుదు శ్రీనివాస్ తో సంప్రదింపులు జరిపాడు. ఇనుముల సతీష్ గతంలో చాలా నిర్మాణాల విషయంలో ఫిల్ వేశాడని అతను గురించి మీకు తెలియదని ఆయనతో పెట్టుకోవద్దని తాను సెటిల్మెంట్ చేస్తానని చెప్పాడు. అనంతరం ఇనుముల సత్యనారాయణ ను బిరుదు శ్రీనివాస్ లను కలిపేందుకు హైదరాబాద్ లోని ఓ మీటింగ్ ఏర్పాటు చేశాడు రవికంటి సతీష్. అక్కడ కూడా ఇనుముల సత్యనారాయణ బిరుదు శ్రీనివాస్ ను 10 లక్షలు ఇవ్వాలని లేనట్లయితే బాంక్విట్ హాల్ కూల్చి వేస్తానని బెదిరించాడు. దీంతో మంథనికే చేరుకున్న తర్వాత బాధితుడు శ్రీనివాస్ తన స్నేహితుడు రామినేని అంజన్నకు చెందిన అకౌంట్ నుండి ఐదు లక్షలు రవికంటి సతీష్ అకౌంట్ కు బదిలీ చేయించాడు అయినప్పటికీ ఇనుముల సతీష్ తన గన్ మెన్ ను వెంట తీసుకువచ్చి మిగతా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని లేనట్లయితే భవనాన్ని కూల్చివేస్తానని హెచ్చరించాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంథని పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 191/2024 లో 329(4),308(5),351(3), ఆర్/డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ యాక్టు సెక్షన్ లో కేసు నమోదు చేశారు. నిర్భయంగా రండి.. మంథని పోలీసులు ఇనుముల సత్యనారాయణకు సంబంధించిన బాధితులు ఎవరైనా ఉన్నట్టయితే నిర్భయంగా వచ్చి పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వం కుల గణన తో పాటు వెంటనే యస్. సి, యస్.

## టి, ఓ. బి. సి ల క్రైస్తవుల గణన చేపట్టాలి

క్రైస్తవులకు 10% రిజర్వేషన్ కల్పించాలి
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కీ త్వరలో వినతి పత్రం సమర్పించనున్న రాష్ట్ర కమిటీ సభ్యులు
తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మున్సిపాలిటీ కేంద్రం నందు,శాంతినగర్ బేతెస్థ మినిస్ట్రీస్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ క్రైస్తవం, ముస్లిం మతాల్లోకి మారిన దళితులకు ఎస్సీ హోదా కల్పించే అంశంపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కేజీ బాలకృష్ణన్ నేతృత్వంలో కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ,దళిత క్రిస్టియన్లను, దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ) రిజర్వేషన్ హోదా అంశం మరోసారి తెరపైకి వచ్చిందనీ,వీరి స్థితిగతులపై అధ్యయనానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కె.జి.బాలకృష్ణన్ సారథ్యంలో కొత్త కమిటీని కేంద్రం ఏర్పాటు చేయటమే ఇందుకు కారణం అనీదేశంలో తరతరాల సామాజిక అవలక్షణం అంటరానితనం కారణంగా ఎస్సీలను బాధితులైన వర్గాలుగా భావించి రాజ్యాంగం వారికి రిజర్వేషన్లను కల్పించిందనీ.1950లో కేవలం హిందువుల్లోని ఎస్సీలకు మాత్రమే ఈ రిజర్వేషన్లు కల్పించి మోసం చేశారని తర్వాత 1956లో సిక్కు మతంలోని దళితుల్నీ, 1990లో బౌద్ధ దళితుల్ని ఇందులో బలవంతంగా చేర్చారనీ కేంద్ర ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేశారనీ. 2004లో మత, భాష పరమైన మైనార్టీలకు జాతీయ కమిషన్ ఏర్పాటు చేశారని, దీన్నే రంగనాథ్ మిశ్ర కమిషన్ అంటారనీ . ఈ కమిషన్ ఎస్సీ హోదాకు, మతానికి లంకె అవసరం లేదని సిఫార్సు చేసిందన్నారు.రెండోది జస్టిస్ రాజేందర్ సచార్ కమిషన్ దేశంలో ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యాసంబంధ పరిస్థితులపై 2005లో ఈ కమిటీ ఏర్పాటైందనీ. మత మార్పిడి తర్వాత కూడా దళిత ముస్లిం, దళిత క్రైస్తవుల పరిస్థితుల్లో మార్పు రాలేదని ఏడుగురు సభ్యుల సచార్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు.క్షేత్రస్థాయిలో పరిస్థితిని బేరీజు వేయటానికి అవసరమైన గణాంకాలు లేవనే కారణంతో ఈ కమిషన్ సిఫార్సులను ఆమోదించలేదనీ అన్నారు,తర్వాతికాలంలో సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్‌పాండే సారథ్యంలోని ఓ కమిటీ 2008లో ఓ నివేదిక ఇచ్చిందనీ దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకూ ఎస్సీ హోదా విస్తరించాలంటూ సిఫార్సు చేసిందనీ గుర్తు చేశారు. జాతీయ మైనార్టీ కమిషన్ కూడా ఇలాంటి ప్రతిపాదనలే చేసిందనీ అన్నారు,అయినా కానీ సరైన గణాంకాలు లేనందున వీటన్నింటనీ పరిగణనలోకి తీసుకోలేదు కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుల ఘనంకణ తో పాటు యస్. సి, యస్. టి %ఒ% బి. సి మరియు ఓ.బి.సి. క్రిస్టియన్ ల ఘనంకణ చెపట్టాలని త్వరలో రాష్ట్ర పతికి, మరియు ప్రధాన మంత్రి కీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కీ వినతి పత్రం అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్టాల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. ఉటుకూరి రాజు, పాస్టర్స్ కొండేటి లాజర్, యం. రూబెన్, ఏర్పుల క్రిస్టోఫర్, పంది మార్క్, సి. హెచ్. కిరణ్ కుమార్, యడవెల్లి అబ్రాహాము, బానోత్ సుధాకర్, కొమ్ము హొసన్నా తదితరులు పాల్గొన్నారు

## కొప్పోలు లో ఘనంగా గణేశుని శోభాయాత్ర



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

మండలంలోని కొప్పోలు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడు బుధవారం శోభయాత్ర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నవరాత్రులు పూజలు అందుకున్న గణేష్ ని వీధుల గుండా తిప్పుతూ శోభాయాత్ర నిర్వహించారు పులిహోర ప్రసాదానికి ఐత రాజు కృష్ణయ్య 50 కేజీల బియ్యం వితరణ చేశాడు కాగా మన్నెం నగేష్ 41,000 కి పాట పాడి లడ్డుదక్కించుకున్నాడు కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలోని భూ సమస్యల పరిష్కారం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 28:
మెదక్ జిల్లా. శివంపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా మండలంలోని మీయొక్క భూసమస్యల పరిష్కారానికై సంబంధిత పత్రములతో ధరఖాస్తులను ప్రతి సోమవారం రోజున శివంపేట మండల తహశీల్దార్ కార్యాలయములో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమమునందు సమర్పించగలరు. ఇట్టి విషయమై కలెక్టరేట్ కార్యాలయము వరకు వెళ్ళవలసిన అవసరం లేదని తెలియజేయడమైనది.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మీ కొండంత వరం
పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రములో రైతు వేదిక ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినకల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను డీసీసీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన రేవంత్ రెడ్డి సర్కార్ ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మీ కొండంత వరం అని కొనియాడారు.కుల్కచర్ల మండలంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడపడుచులకు ఒక లక్ష 1,16 రూపాయలు అందించడం గొప్ప వరమని అన్నారు.రాబోయే రోజుల్లో 1,00116 రూపాయలతో పాటు తొలం బంగారం అందిస్తామని అన్నారు.తర్వాత మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా రూ.500/-లకు గ్యాస్ సిలిండర్ పొందిన మహిళలకు గుర్తింపు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిచంద్ర, డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,కార్యదర్శి గోపాల్ నాయక్,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు రాంచందర్ నాయక్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు నాగని ఆంజనేయులు,తహసీల్దార్ మురళీధర్,మాజీ ఎంపీటీసీ ఆనందం,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ అధ్యక్షులు,కార్యదర్శులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ మాజీ సర్పంచులు,మాజీ వార్డ్ మెంబర్లు మోత్కూర్ వెంకటేష్, ఇదిగల్ల శ్రీనివాస్,పార్టీ కార్యకర్తలు,నాయకులు,లబ్ది దారులు,తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులకు మద్దతుగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరపున నిరసన ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్





రుణమాఫీ కానీ రైతులకు మద్దతుగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరపున నిరసన ర్యాలీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి రైతులతో కలిసి కలెక్టరేట్ వద్ద కలెక్టర్ కి వినతిపత్రంతో పాటు రుణమాఫీ కానీ రైతుల వివరాల పత్రాలను అందజేసిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కల్వకుంట్ల ,జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ,రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు ,డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ:-సీఎం రేవంత్ రెడ్డి కుర్చీలో కూర్చునే దాకా ఒకమాట – కూర్చున్నాక మరో మాట మాట్లాడుతున్నారు.డిసెంబర్ 9 న రుణమాఫీ, రైతు భరోసా, కూలీలకు కూడా డబ్బులు ఇస్తామని మాయ మాటలు చెప్పాడు.అబద్దపు పునాదుల మీద రేవంత్ రెడ్డి గద్దెనెక్కారు. అది ఎంతో కాలం నిలవదు.రైతు బంధుని భరోసా గా పేరు మార్చి నిధులు ఇవ్వలేదు,40% మంది రైతులకు రుణమాఫీ కాలేదు,పల్లెల్లో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు,ఊరిలోకి వెళ్లి రైతులను అడగండి. వాస్తవాలు తెలుస్తాయి.రైతుల ఉసురు తప్పక ప్రభుత్వంకు తగులుతుంది.కుర్చీలా కోసం, పదవులు కాపాడుకోవడం కోసం ఢిల్లీ పెద్దల మెప్పు కోసం విగ్రహాలు ఏర్పాటు చేయడం తప్ప, రైతు రుణమాఫీ పై శ్రద్ద లేదు.కుర్చీ గ్యారంటీ పై ఉన్న ధ్యాస, ఇచ్చిన అరు గ్యారంటీ లపై లేకపోవడం విచారకరం.కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం.24 గంటల కరెంట్, నీరు, విత్తనాలు అందుబాటులో ఉంచి, పెట్టుబడి సాయం అందించి విత్తనం నాటిన నుండి పంట కొనుగోలు చేసే వరకు రైతుకు అండగా ఉండి రైతు బంధు గా కేసీఆర్ నిలిచారు.ఆ పాలనకు, మీ పాలన కు ఉన్న వ్యాత్సాహం చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి షరతులు లేకుండా భేషరతుగా రుణమాఫీ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు,మాజీ జెడ్పీటీసీలు,కౌన్సిలర్లు,మాజీ ఏఎంసి చైర్మన్లు,వైస్ చైర్మన్లు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ,మండల నాయకులు,కార్యకర్తలు,మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు .

## మేదరి కులస్తులను ఎస్టి జాబితాలో చేర్చాలని తహసీల్దార్ కు వినతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ టౌన్
ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని మేదరి కులస్తుల ర్యాలీ





జగిత్యాల జిల్లా రాయికల్ మండల మహేంద్ర మేదరిసంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ లో భరతమాత విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వి ఎస్ గార్డెన్ నందు సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రకృతి సిద్ధంగా లభించే వెదురుతో పనిముట్లు తయారు చేస్తూజీవనం కొనసాగించే మేదరి కులస్తులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఇతర రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ జాబితాలో ఉన్నప్పటికీ. తెలంగాణలో మాత్రం బి సి ఏ జాబితాలో ఉన్నది అట్టి దానిని ఎస్టీ జాబితాలో చేర్చాలి. మేదరి ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఈ పోటీ ప్రపంచంలో ఆధునిక శిక్షణ ఇచ్చి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇందూరు గంగాధర్ సలహాదారు గైని లచ్చన్న రాయికల్ మండల అధ్యక్షులు సిలివేరి సురేష్ రాయికల్ పట్టణ సంఘం అధ్యక్షులు ఊరేడి లక్ష్మీ నరసయ్య,ఇందూరి రాజు ఊరెడి గంగాధర్ ,చిలువేరు చిన్నరాజు,శనిగరపు రాజ నరసయ్య,చంద రాజ నరసయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు కనికరం రాజమణి ,జమున లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు అని సంఘ సభ్యులు తెలియజేశారు.

## రామచంద్రం మృతి పట్ల సంతాపం తెలిపిన పాశం గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపొడు

మండల బి ఆర్ ఎస్ నాయకుడు అయితగోని కృష్ణ గౌడ్ తండ్రి రామచంద్రం మరణించిన విషయం తెలుసుకొని పార్థివ దేహానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు కార్యక్రమంలో కన్నెబోయిన అంజయ్య యాదవ్ కొత్ర శ్రీనివాస్ ఐత రాజు నాగరాజు ఆవుల కుమార్ సైదిరెడ్డి కన్నెబోయిన సైదులు బొమ్ము నాగరాజు తదితరులు ఉన్నారు



# దళితులపై ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షత చూపుతుంది

హుజురాబాద్ లోని దళితబంధు బాధితుల ఉసురు తాకి పోతారు
అక్రమ అరెస్ట్ చేసిన సాధన సమితి సభ్యులను వెంటనే విడుదల చేయాలి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో రెండవ విడత దళితబంధు నిధులు విడుదల చేయాలనీ ఉరి ప్రదర్శన కార్యక్రమన్ని చేయకుండా అడ్డుకున్న పోలీసులు దళితబంధు సాధన సమితికి భయపడే అరెస్ట్ చూపించిన మంత్రి పొన్నం హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితబంధు రెండవ విడత నిధులకోసం గత 10నెలల నుండి ప్రభుత్వంపై ఒత్తిడి చేసే అనేక కార్యక్రమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చెవిటోడి ముందు శంఖం ఉదినట్టు ఉంది ఈ ప్రభుత్వ వైఖరి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఖమ్మంలోని చింతకాని మండలంలో 847 కుటుంబాలకు 15కోట్ల 54లక్షల 32వేయిల 620 విలువైన దళితబంధు చెక్కుల ప్రొసీడింగ్ కాపీలు అందించడం జరిగింది మరి హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులు ఏం పాపం చేసారని మాకు రావాల్సిన రెండవ విడత నిధులు ఆపుతున్నారు మీ కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఒక్కరూపాయి కూడా కేటాయించాల్సిన అవసరం లేదు గత ప్రభుత్వం మా ఖాతాలో జమ చేసిన 10లక్షల నుండి 5లక్షలు ఇచ్చారు మిగితా 5లక్షలు ఇవ్వడానికి మీకేం నొప్పి అని ఈరోజు ప్రభుత్వన్ని అడుగుతున్నాం కేవలం నీ నియోజకవర్గం దళితులకే నువ్వు ఉప ముఖ్యమంత్రివ మాకు కదా చింతకాని మండలం దళితులపై కన్నతల్లి ప్రేమ మిగితా రాష్ట్రంలో ఉన్న దళితులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే దళితుల ఉగ్రరూపం ఎలా ఉంట్టుందో ఈ ప్రభుత్వని చూపించడానికి దళితులు అంత ఏకమై ఉన్నారు ఇప్పటికైనా హుజురాబాద్ నియోజకవర్గంలోని రెండవ విడత దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలనీ లేని పక్షంలో రాష్టంలో ఉన్న దళితులం అంత ఏకమై ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి చేసి రెండవ విడత మంజూరు చేసే వరకు వదిలిపెట్టమని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్,అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి, దసరాపు నాగరాజు, మహంకాళి రమేష్, గాజుల కుమార్, సరిగోమ్ముల విజయ్, రామంచ శ్రీకాంత్, మోతె అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నరేందుల ప్రసాద్



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ప్రముఖ న్యాయవాది నరేందుల ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల్లో ప్రసాద్ ను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు అందించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పనిచేసే జర్నలిస్టులందరికీ అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం అదేవిధంగా హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు జాతీయ కార్యదర్శి ఆనందం, జిల్లా కార్యదర్శి బాపురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ నుండి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ప్రసాద్ ఎన్నిక కావడం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

# శిశు మందిర్ లు లేకుంటే సమాజమే నిర్వీర్యమయ్యే ప్రమాదం

ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు నిధులిస్తారా? భారతీయ సంస్కృతికి నిలయమైన శిశు మందిర్ లకు పైసలెందుకు ఇవ్వరు? నిర్వీర్యమవుతున్న ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు పట్టించుకోరు? దేశ చరిత్రను వక్రీకరిస్తూ విదేశీ భావజాలాన్ని పెంచిపోషిస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులుకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...

జమ్మికుంటలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాక్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్





ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తుండటం శోచనీయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.'చీపురపుల్లతో సైతం ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పోషిస్తూ దేశ భద్రతకు ముప్పుగా పరిణమించిన మదర్సాలకు ప్రభుత్వాలు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం? అదే సమయంలో భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతిని పెంపొందిస్తూ విద్యను అభ్యసిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలకు ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వడం లేదు?అని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాకును కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ సరస్వతి శిశుమందిర్ గొప్పతనంతోపాటు శిశు మందిర్ కు, కార్పొరేట్ స్కూళ్లకు మధ్య ఉన్న తేడాను వివరించారు. దీంతోపాటు కార్పొరేట్ యుగంలో, విదేశీ విచ్చలవిడి సంస్కృతి కొనసాగుతున్న ఈరోజుల్లో కూడా అన్నింటినీ అధిగమిస్తూ శిశు మందిర్ నిలబడి ఎదుగుతున్నందుకు అభినందించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, కార్పొరేట్ శక్తులు ఈ దేశ చరిత్రను వక్రీకరిస్తూ విదేశీ భావజాలం, సంస్కృతిని పెంపొందిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఏమన్నారంటే కేంద్ర మంత్రి మాటల్లోనే..తెలంగాణలో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 20 వేలకుపైగా స్కావెంజర్ పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టించుకోవడం లేదని బండి సంజయ్ మండిపడ్డారు. మధ్యాహ్న భోజన బాధ్యత కూడా ప్రధానోపాధ్యాయులపైనే పెట్టారు. ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ శాఖకు విద్యా మంత్రి కూడా లేకపోవడం శోచనీయం. భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతికి అనుగునంగా విద్యను అభ్యసిస్తున్న ఏకైక పాఠశాల సరస్వతి శిశు మందిర్ మాత్రమే. దీంతోపాటు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను, రాష్ట్రాల్లో ఎదురవుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు విద్యార్థులకు బోధిస్తూ సమకాలీన అంశాలపై అవగాహన కల్పిస్తున్న సంస్థ కూడా సరస్వతి శిశు మందిర్ మాత్రమే. శిశు మందిర్ లు లేకపోతే సమాజం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉంది. అట్లాంటి శిశు మందిర్ ల ఏర్పాటుకు ప్రభుత్వం నుండి సహకారం లేకపోవడం బాధాకరం. అదే ప్రభుత్వం ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు మాత్రం భారీ ఎత్తున నిధులిస్తుండటం శోచనీయం. చీపురపుల్లతో ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న మదర్సాలకు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం?నేను శిశు మందిర్ విద్యార్థినని గర్వంగా చెప్పుకోగలుగుతున్నా. నాతోపాటు మా అన్నయ్యలు, అక్క కూడా శిశు మందిర్ లోనే చదువుకున్నరు. 1 కోటి 30 లక్షల రూపాయలతో వ్యయంతో గర్ల్స్ హాస్టల్ భవనం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. పూర్తి స్థాయిలో రెసిడెన్షియల్ స్కూల్ గా మారడంవల్ల దూర ప్రాంతాల నుండి కూడా ఇక్కడికి వచ్చి ఈ హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారు. కోరుట్ల, జగిత్యాల, సిరిసిల్లసహా ఉమ్మడి జిల్లాతోపాటు పొరుగు జిల్లాల నుండి ఇక్కడికి చదువుకుంటున్నారు. యోగా, శాఖ, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వ్యవసాయాన్ని కూడా నేర్పించడం ఈ స్కూల్ ప్రత్యేకత.1973లో ఇక్కడ సరస్వతి శిశు మందిర్ ప్రారంభమైంది. పదేళ్ల తరువాత 1983లో విద్యారణ్య ఆవాస కేంద్రాన్ని 41 మంది విద్యార్థులతో ఏర్పాటు చేసుకున్నరు.. ఆనాడు 4, 5, 6 తరగతులే ప్రారంభించుకున్నం. ప్రస్తుతం ఈ అవాస కేంద్రంలో 360 మంది బాలురు, 150 మంది బాలికలతో కలిసి మొత్తం 510 మంది విద్యార్థులకుపైగా చదువుకోవడం సంతోషంగా ఉంది.1981లో అప్పటి జిల్లా కలెక్టర్ శర్మగారు ఈ కేంద్రం కోసం 20 ఎకరాల స్థలాన్ని మంజూరు చేశారు. నాటి ప్రభుత్వ ధర చెల్లించి ఈ స్థలాన్ని కొనుగోలు చేశారు.ఇక్కడ చదువుకున్న వాళ్లలో ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, రాజకీయ నాయకులయ్యారు. విదేశాల్లో సొంతంగా కంపెనీలు ఏర్పాటు చేసుకుని ఎంతో మందికి ఉద్యోగాలు కల్పిస్తూ స్థిరపడ్డ వాళ్లు కూడా ఉన్నారు. సంతోషకరమైన విషయమేందంటే... శిశు మందిర్ లో చదువుకున్న వాళ్లు ఏ రంగంలో ఉన్నా సరే...జాతీయవాద భావజాలంతో పనిచేస్తుండటం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.

# శివకుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బుక్కులు పెన్నులు అందజేత.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 18:

మెదక్ జిల్లా.శివంపేటమండలం గూడూరు గ్రామానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ శివకుమార్ సార్ జన్మదిన సందర్భంగా నాను తండాలో పాఠశాల పిల్లలకు పలకలు, పెన్నులు,పెన్సిల్స్, కలర్ పెన్సిల్స్, చాక్లెట్లు పంచిన బిక్య తండా మాజీ ఉప సర్పంచ్ కిషన్ నాయక్. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌస్య మేడం, కుమార్ సార్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తండా యువకులు డి రమేష్, కె.గోవింద్, డి రవీందర్ అంగన్వాడి టీచర్ సుగుణ తదితరులు మహిళా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయవాది బిఆర్ఎస్ నేత మృతి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 18:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత న్యాయవాది పిట్ల సత్యనారాయణ 63 అనారోగ్యంతో మృతి చెందారు. దొంతి గ్రామానికి చెందిన పిట్ల సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ శివంపేట మండల అధ్యక్షునిగా పలు పర్యాయాలు పనిచేశారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. పిట్ల సత్యనారాయణ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాధవరెడ్డి,వంజరి కొండల్,పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# ఉత్తమ పి ఈ టి గా ఎంపికైన నాయుడుపాలెం వ్యాయామ ఉపాధ్యాయుడు

(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 18: నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గస్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికైన హాలియా,అక్షయ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మెగావత్ మంగ్యా నాయక్ నినాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మెమొంటో ఇచ్చి,శాలువా కప్పి సన్మానించారు

# రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్ సెప్టెంబర్ 18 ఆల్వాల్ ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఉద్యమకారుల ఆశాజ్యోతి డాక్టర్ చీమ శ్రీనివాస్ 53వ జన్మదిన వేడుకలు హైదరాబాదులోని ఆల్వాల్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం.రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ.శ్రీనివాస్ మాట్లాడుతూ. నాకు జన్మదిన వేడుకలు శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు..పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆశాజ్యోతి ప్రభుత్వానికి ఉద్యమకారులకు వారధిగా ఉంటున్న పెద్దన్న డాక్టర్ శ్రీనివాస్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఉద్యమకారుల కోసం పోరాటం చేసే శక్తి భగవంతుడు ఇవ్వాలని వారన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి అనంతలక్ష్మి నాయకులు భాస్కర్ అవినాష్.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# డిస్ట్రిక్ లెవెల్ యోగాసన కాంపిటీషన్ కు ఎంపికైన త్రినిటి విద్యార్థులు




ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ యోగాసనా భారత ఆధ్వర్యంలో నల్గొండ ఫిఫ్త్ లెవెల్ డిస్టిక్ యోగాసనా స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ యోగాసన కాంపిటీషన్ నిర్వహించి డిస్టిక్ లెవెల్ ఛాంపియన్స్ ని ఎన్నిక చేయడం జరిగింది. వీరిని 28, 29 సెప్టెంబర్ లో జరిగే రాష్ట్రస్థాయి యోగాసనా కాంపిటీషన్లో పాల్గొను టకు అర్హత సాధించారు. వీరిలో త్రినిటీ విద్యార్థిని, విద్యార్థులు 37 మంది పాల్గొనగా వారిలో 9 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రతిభ కనబరిచి నిజామాబాదులో జరగబోయే యోగాసనంలో పాల్గొన్నారు. పి సాత్విక్, బి చరణ్ సాయి, కే శ్రీ గణేష్, ఏ మణిదీప్, బి మనీ, అక్షిత, ప్రీతి చరణ్య, కీర్తి, లోహిత వీరిలో నల్గొండ డిస్టిక్ పేపర్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ లో మొదటి స్థానంలో పి సాత్విక్, రెండవ స్థానంలో బి చరణ్ సాయి, మూడవ స్థానంలో శ్రీ గణేష్, వారి ప్రతిభను కనబరిచారు. వీరికి నల్గొండ ఆర్డీవో వందనం శ్రీదేవి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బోయపల్లి కృష్ణారెడ్డి చేతుల మీదుగా మెడల్ అందుకున్నారు. యోగాసన కాంపిటీషన్లో పాల్గొన్న ట్రినిటీ విద్యార్థిని విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థ చైర్మన్ సంస్థ చైర్మన్ కె వి బి కృష్ణారావు, డాక్టర్ కం ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, యోగాసనా సార్ గోపాల్, కిరణ్ (పి ఈ టి) సుమతి (పి ఈ టి) అభినందించారు

# స్వచ్ఛత హి సేవ 2024 లో ప్రజలందరూ పాల్గొనాలి

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల





స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0 లో భాగంగాస్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 17 సెప్టెంబర్ 2024 నుండి 02 అక్టోబర్ 2024 వరకు నిర్వహించబడుతుందని మున్సిపల్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు బుధవారం రోజున ఏకీన్పూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి, పోస్టర్స్ మరియు బ్యానరులను రిలీజ్ చేసారు. విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించి,వ్యాసరచన పోటీ నిర్వహించారు. అంతేకాకుండా పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు.ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమము లో భాగం గా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు పట్టణంలోని ప్రజలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ పట్టణమును పరిశుభ్రంగా ఉంచడం కోసం కృషి చేయడం జరుగుతుందని మరియు అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతపై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గోనెల మహేష్, మున్సి నిసిపల్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

23వ వార్డులో ఘనంగా గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం
చూపరులను ఆకట్టుకుంటున్న24 అడుగుల భారీ లంబోదరుణి విగ్రహం





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పిడమర్తి మల్లన్న యువసేన నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ పిడమర్తి మల్లన్న చౌరస్తా నందు 23 వ వార్డులో పిడమర్తి మల్లన్న యువసేన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని 24 అడుగుల విగ్రహం దగ్గర బుధవారం నిర్వహించిన లడ్డూ వేలం పాట లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల హరిచరణ్ 100,116రూపాయలకు దక్కించుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలు తొలగి ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి యువసేన నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పిడమర్తి ప్రసాద్, పిడమర్తి మధు, వెంకటేష్, మహేష్, భరత్, బాచి, మహేందర్, సంపత్, జెమిని, శ్రీకాంత్, చింటూ, వేల్పుల ప్రశాంత్, ఒగ్గు నర్సి, రావుల జానీ, పాల్వాయి కృష్ణ, పాల్వాయి శివ, సచిన్, తదితరులు తదితరులు పాల్గొన్నారు

# నందమూరి బాలకృష్ణ కు ఘన స్వాగతం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




మునుగోడు నియోజకవర్గ పరిధి లోని చౌటుప్పల్ మండలంలోనీ దండు మల్కాపురంలో ఇండస్ట్రియల్ పార్క్ లో సినిమా షూటింగ్ సంధర్భంగా విచ్చేసిన నటరత్న నటసింహా నందమూరి బాలకృష్ణ కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించడం జరిగినది.మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి,చౌటుప్పల్ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మండల ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేశం గౌడ్,చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు,బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలివేరు రాజు, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు యట వెంకటేశం,మండల ప్రచార కార్యదర్శి గోగినేని కృష్ణతేజ,వల్లేటి రామకృష్ణ, పస్తం శ్రీను తదిరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్ పాస్ లు అందజేత




ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గ్రామంలో ఉన్న పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాదాపు 200 ఉచిత బస్ పాసులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్ పూర్, నాగాయపల్లి , బోయిన్ పల్లి గ్రామాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి వస్తారని వారికి ఇబ్బంది కలగకుండా ఉచిత బస్ పాసులను అందించినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కనకరాజు మండల నాయకులు నాశమైన వెంకటేష్ , తునికి మహేష్ ,పంతులూరి కనకరాజు , యూత్ అధ్యక్షులు కూర కృష్ణ, ఈద వెంకటేష్ ,పంతులూరి సాయి, పాశం భాస్కర్, దండు రవీందర్ వనం రవి తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన పోలీసు కళాబృందం

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

సూర్యాపేట జిల్లా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ సీ ఐ చరమంద రాజు ఎస్ఐ ముత్తయ్య హుజూర్ నగర్ పట్టణం లోని విజయ విద్యా మందిర్ పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సైముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్ లలో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు అన్నారు బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరినారు సైబర్ మోసాలపై " 1930 " టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను స్టేటస్, డిపి లుగా పెట్టుకోవద్దని మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారుడ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ నుఅతిక్రమించొద్దు అని అన్నారు.

యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డు పెట్టుకోవాలని అన్నారుఅనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం నందు ఏ.ఎస్.ఐ రమేష్ , కానిస్టేబుల్ నాగరాజు, సత్యనారాయణ, హోం గార్డ్ రవీందర్, సైదా నాయక్,విజయ విద్యా మందీర్ పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ కుసుమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు, వార్డ్ ప్రజలకు తడి, పొడి చెత్తపై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, వార్డ్ కౌన్సిలర్ రావికంటి రాజు లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వార్డులలోని ప్రజలు, సంఘ సభ్యులు చెత్తను వేరుచేయాలని తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని మున్సిపాలిటీ పరిధిలో 17 చెత్త సేకరణ వాహనాలు వార్డులలో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఇంటి పన్ను వసూళ్ళలో జమ్మికుంట 5వ ర్యాంక్ సాధించిందని, రానున్న రోజుల్లో చెత్త సేకరణలో కూడా జమ్మికుంట మున్సిపాలిటీ మంచి ర్యాంక్ సాధించాలని సంఘ సభ్యులను, వార్డ్ ప్రజలను కోరారు. కూరగాయలు, కిరాణ సామాన్లు కొనేందుకు వెళ్ళేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాకుండా జ్యూట్ బాగ్స్ ఉపయోగించాలని నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటికప్పుడు నీరును పారబోయలని లేనియెడల దోమలు వ్యాప్తి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సీఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు అబేధభాను, మల్లీశ్వరి, రజితలతో పలువురు సంఘ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు..

# బాల్య వివాహాల పైన అవగాహన సదస్సు








సాధన సంస్థ ప్రతినిధులు బి. నర్సిములు,సంజమ్మ,రాంచంద్రయ్య

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బండ వెలికిచర్ల ఆశ్రమ బాలికల పాఠశాల మరియు కేజీబీవీ,రామలింగేశ్వరా జూనియర్,డిగ్రీ కళాశాల,జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బాల్యవివాహల పైన సాధన సంస్థ ప్రతినిధులు బి. నర్సిములు,సంజమ్మ, రాంచంద్రయ్య,ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలవరలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ అధికారి దేవికిషన్,18 సంవత్సరాలు నిండని అమ్మాయికి గాని 2 సంవత్సరాల నిండని అబ్బాయికి పెళ్లి చేయరాధని అన్నారు.ఒకవేళ చేసిన ఆకుట్టుంబికులకు సహకారం చేసిన పెద్దలకు లక్ష రూపాయలు జరిమానా,మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించబడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ బాలవరలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ అధికారి దేవికిషన్ అన్నారు.గ్రామాలలో జరిగే బాల్య వివాహల నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆడపిల్లలుకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని తెలిపారు.చిన్న వసులో పెళ్లిళ్లు చేస్తే బాల్య వివాహ నిషేధ చట్టం - 2006 ప్రకారం కఠిన కారగారా శిక్షలు విధించి జైలుకు పంపుతామని హెచ్చరించారు.చిన్న పిల్లలకు బాల్య వివాహాలు చేయకుండా నిర్మూలన చేయడానికి ఈ లాంటి కార్యక్రమాలు సాధన సంవస్థ స్వచ్ఛందంగా ముందుకు రావడం గర్వాంగా ఉందని వారు కొనియాడుతూ కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో సాధన సంస్థ లీగల్ సర్వీస్ అత్తారిటి గౌస్ ఫాష,మోహన్, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# డాక్టర్ చీమ శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జానకి రెడ్డి

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 18
ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ 53వ జన్మదిన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు

## పి ఆర్ టి యు టీ ఎస్ మహమ్మదాబాద్ మండలనూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్
మహమ్మదాబాద్ సెప్టెంబర్ 18






మహమ్మదాబాద్ మండల శాఖ (2024-2026) సంవత్సరానికి బుధవారం నిర్వహించిన నూతన కార్యవర్గాన్ని జిల్లా శాఖ అధ్యక్షులు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా-బి.భీమ్ రెడ్డి,మండల కార్యదర్శిగా-పుట్టి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు,బి. నర్సింలు, మహిళా ఉపాధ్యక్షులు.వి. మంజుల, కార్యదర్శి,ఎం. రమేష్, మహిళా కార్యదర్శి- వనజలత. ఉపాధ్యక్షులు-రేణుక,కార్యదర్శి-ఆంజనేయులు, ఉపాధ్యక్షులు-వెంకటయ్య ను ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించి శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్, జైపాల్ రెడ్డి ,వెంకటేశ్వర్లు ,జనార్దన్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువు లోగా రైస్ డెలివరీ పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

నిర్దేశించిన గడువు లోగా ఖరీఫ్ 2023-24 , రబీ సీజన్ లకు సంబంధించి పెండింగ్ రైస్ డెలివరీని తప్పని సరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న . రైస్ డెలివరీపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ 2023-24, రబీ సీజన్ 2023-24 కు సంబంధించి బాకీ ఉన్న రైస్ డెలివరీ నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రా రైస్ మిల్లులు వారికి కేటాయించిన ధాన్యాన్ని ప్రాసెస్ చేసి ప్రతిరోజు కనీసం 30 ఏసికే లు డెలివరీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైస్ డెలివరీ ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని, రైస్ మిల్లులు పూర్తి స్థాయిలో నడుస్తూ నిర్దేశించిన గడువు లోగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.పెండింగ్ బాయిల్డ్ రైస్ డెలివరీ ప్రక్రియ సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మైనారిటీ యువత కోసం నైపుణ్య అభివృద్ధి కోర్సులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఫ్సీ) ద్వారా నిరుద్యోగ మైనారిటీ యువత కోసం నైపుణ్య అభివృద్ధి కోర్సులు ఐటి స్కిల్స్. విద్య. ఆరోగ్యం. అకౌంటింగ్ (సి ఎ, తల్లీ , ఐటీ , -జిఎస్టి. హౌసింగ్.పశువుల పెంపకం మరియు డైరీ మరియు వెటర్నరీ మొదలైనవి ఫ్యాషన్ డిజైనింగ్ (టైలరింగ్) -బ్యూటిసియన్, హార్టికల్చర్, టూరిజం మరియు హాస్పిటాలిటీ, ఎయిర్ హెూస్టెస్ క్యాబిన్ క్రూ, మొదలైనవి. ఎల్ ఎం వి -హెచ్ఎంవి డ్రైవింగ్, ఎలక్ట్రీషియన్, ఫైర్ %d% సేఫ్టీ, స్వయం ఉపాధి, స్మార్ట్ ఫోన్ హ్యాండ్‌సెట్ రిపేరింగ్, సాఫ్ట్ వేర్ %d% హార్డ్ వేర్, అడ్వాన్స్ మెకనైజ్డ్ ఫర్నీచర్, మ్యానుఫ్యాక్చరింగ్, (ప్యాకేజింగ్ ఇండస్ట్రీ) మొదలైనవి, నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ ఎస్ డి సి) / టాస్క్ / మెప్మా / బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ (వి .ఈ ), మరియు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ లేదా డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్‌తో మైనారిటీ (ముస్లిమ్స్, బుద్దిస్ట్, పార్సిస్, సిఖ్స్ మరియు జైన్స్) యువతకు శిక్షణ ఇచ్చే శిక్షణా సంస్థలు, ప్రాజెక్ట్ ల హార్డ్ కాపీలను నివేదికతో పాటుగా, వీసీ - మేనేజింగ్ డైరెక్టర్ , టీజీఎంఫ్సీ , హైదరాబాద్ కి సమర్పించాలని, శ్రీ బి. వినోద్ కుమార్, జిల్లా అల్ప సంఖ్యాఖ వర్గాల సంక్షేమ శాఖ అధికారి, పెద్దపల్లి రిజిస్ట్రేషన్ మరియు అనుబంధం కలిగిన శిక్షణా సంస్థలను కోరడమైనది.తేది.04.10.2024 లోపల టీజీఎంఫ్సీ , మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ కార్యాలయం 5వ అంతస్తులో, హజ్ హౌస్ నాంపల్లి లో క్రింద తెలియపరచిన ప్రోఫార్మా తో పాటు ధరఖాస్తులు సమర్పించవలెను.

## గణపతి లడ్డు కైవసం చేసుకున్న శ్రీనివాస్



గణపతి లడ్డు కైవసం చేసుకున్న భక్తులకు శుభాకాంక్షలు.
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

బడంగ్ పేట్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ కృష్ణ కాలనీ ప్రతిష్టించిన వినాయకుడి లడ్డు వేలం పాట లొ మంగళవారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో రూ లడ్డు మాస్ కళ్యాణ్ శ్రీనివాస్ 81000 రూపాయలతో వేలంపాటలో లడ్డుని దక్కించుకున్నారు మరియు కలశమును 30 వేల రూపాయలతో బంకాల చెన్నయ్య ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, శేఖర్, సతీష్, రవికాంత్ రెడ్డి, రాఘవేందర్, రమణ, గాంధీ, మోహన్, ప్రసాద్, సంధ్య, సందీప్ రెడ్డి, రజినీకాంత్, రాఘవేందర్, కాటారం రాజు, సాయి తేజ, శ్రీశైలం, రాజేష్మ, భాస్కర్, నాయకు, రాఘవేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, దుర్గ ప్రసాద్, మరియు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## చర్ల మండలంలోఘనంగా గణేష్ నిమజ్జనం

ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెంజిల్లా చర్ల మండలం లో పెట్రోల్ బంక్. సూపర్ బజార్. పద్మశాలి బజార్.గణనాథులు నవరాత్రులు నిష్ఠతో భక్తిశ్రద్ధలతో పూజలు ముగించుకొని నిమజ్జన కార్యక్రమానికి మేళతాళాలతో ఆడపడుచుల కోలాటాలతో శోభాయాత్రగా తరలి చివరిరోజు ప్రత్యేకమైన పూజలందుకొని తాళిపేరు గంగమ్మ తల్లి ఒడిలోకి చేరుకున్నాడు. ఈ నిమజ్జన కార్యక్రమంలో పెట్రోల్ బంక్ కమిటీ ప్రత్యేకంగా హిందూ ధర్మం ఉట్టిపడేలా శోభయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు భక్తులు పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు.

## జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





మండలంలో అధికారులకు ప్రభుత్వం కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జూలపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందే దిశగా ఉపాధ్యాయులు ప్రణాళిక బద్దంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జూలపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ అర్హులైన ప్రజలకు గ్యారెంటీ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద నాటిన మొక్కల సంరక్షణకు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జూలపల్లి తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ ధరణి దరఖాస్తులు, మీసేవ కేంద్రం ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లు మొదలగు వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలో జరుగుతున్న ఎన్.సి.డి సర్వే నాణ్యతను పర్యవేక్షించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జూలపల్లి మండల తహసిల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఏపిఓ సదానందం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై ఓదెల మండల హెడ్ మాస్టర్ లతో...



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల విద్య పై ఓదెల మండల హెడ్ మాస్టర్ లతో సమీక్షించారు. ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు, పాఠశాలలో విద్యార్థుల మానిటరింగ్, విద్యా బోధన విధానాలు, ప్రస్తుత విద్యా సంవత్సరం రూపొందించుకున్న లక్ష్యాలు మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో చేరుకునేలా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు ఆలస్యంగా హాజరవుతున్నారని ఎటువంటి ఫిర్యాదులు రావద్దని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని, హాజరు తక్కువ ఉన్న విద్యార్థులపై శ్రద్ధ వహించి వారి ఇంటికి వెళ్ళి ఫాలో అప్ చేసే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కనీస విద్య ప్రమాణాలు అందే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధించాలని, పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లంలో చదువడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి విద్య ప్రమాణాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఏ.ఎం.ఓ. డా.పిఎం షేక్, ఓదెల మండలంలోని పాఠశాలల హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిజెపి నాయకుల దిష్టి బొమ్మ దహనం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బీజేపీ కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి, శివసేన నాయకులు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఆదేశాల మేరకు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ల సూచన మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద బిజెపి నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నినాదలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్ లు మీడియా తో మాట్లాడుతూ బీజేపీ నాయకులు వెంటనే రాహుల్ గాంధీ గారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎంపి తన్విందర్ సింగ్ బిట్టు, సంజయ్ గైక్వాడ్ లపై పోలీస్ లు అటెంప్ట్ మర్డర్ కింద కేసు పెట్టాలని ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా బీజేపీ నాయకులు ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని బీజేపీ నాయకులు బయపడి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో రాహుల్ గాంధీ గారి పై పెరుగుతున్న ఆదరణ ను తట్టుకోలేకపోతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ పై ఇకనైనాఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, లేదంటే బీజేపీ నాయకులను తిరగనివ్వము అని హెచ్చరించారు.

# ములుగు జిల్లా కారడవిలో అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ 'పొదెం' పర్యటన ...!! అటవీ చైర్మన్ కు అధికారులు అపూర్వ స్వాగతం.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 18: ములుగు జిల్లాలో కీకరారణ్యం దట్టమైన దండకారణ్యం అయితేనేం... కాలినడకన వెళ్లాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా అరణ్యంలో అడుగు పెట్టారు. ఇటీవల ప్రకృతి వ్యాపారీత్యా లకు ధ్వంసమైన అటవీ వృక్షాల పరిశీలనకు పూనుకున్నారు. కాకుల దూరని కారడవిలో కిలోమీటర్ల కొద్దీ కాలినడకన పయనించారు. ఇంతకీ ఎవరంటే..వారే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య .ఈ ఘటన బుధవారం ఉదయం ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యంతో ములుగు జిల్లాలో భారీగా అటవీ సంపద దెబ్బతింది. దాదాపు 500 ఎకరాల్లో అటవీ వృక్షాలు ధ్వంసమయ్యాయి. ఈ విషయం తన దృష్టికి రావడంతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య గారు బుధవారం ములుగు జిల్లా అటవీ ప్రాంత పరిశీలన పర్యటన పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఉదయమే ములుగు హెడ్ క్వార్టర్ కు ఆయన చేరుకున్నారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ శాఖ అధికారులు ములుగు వద్ద చైర్మన్ 'పొదెం'కు ఘన స్వాగతం పలికారు. తరువాత తాడువాయి చేరుకున్న వారికి జిల్లా అదనపు కలెక్టర్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జిల్లా అటవీ అధికారి, డివిజనల్ ఫారెస్ట్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, పొదెం అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆహ్వానించారు. అనంతరం 'పొదెం' కాలి బాటన అటవీ మార్గాన వెళ్లారు. ముందుగా వారికి అటవీ అధికారులు ఏర్పాటు చేసిన ఈ ప్రకృతి ప్రకోపానికి సంబందించిన ఫోటో ఎక్జిబిషన్ డి ఎఫ్ ఓ వివరించారు, కిలోమీటర్ల కొద్ది నడిచి ప్రకృతి వైపరీత్యంతో ధ్వంసమైన వృక్షాలను పరిశీలించారు. వృక్షాల పెంపకం తీరును పరిశీలించారు. దట్టమైన అరణ్యమైనప్పటికీ పొదెం ఉత్సాహంగా నడిచి, అందరినీ ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ అధికారులతో, స్థానిక ఫారెస్ట్ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ 'పొదెం' వీరయ్య గారు సమావేశం అయ్యారు. అటవీ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నష్టం పై అంచనా వేసి నివేదికలు పంపించాలని తెలిపారు. అటవీ సంరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, వృక్షాలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. ప్రభాకర్ , డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ములుగు గారు, ఎఫ్డిసి డి ఎం మాధవి, ఎఫ్ డి ఓ ఏటూరునగరం తదితరులు పాల్గొన్నారు.

# చీడపీడల పట్ల జాగ్రత్తగా ఉంటే అధిక దిగుబడులు



జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్
ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 18

రైతులు తాము వేసిన పంటలలో చీడ, పీడల నివారణకై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండికంది, వరిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్ తెలిపారు. బుధవారం మహమ్మదాబాద్ మండలం మొకర్లాబాద్ లో కంది, వరి పంటలను రైతులతో కలిసి వారి పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుత కాలంలో వరి, కంది పంటలో రైతులు . ముఖ్యంగా కంది పంటలో ఆకుచుట్టుపురుగు, పెంకు పురుగు, మచ్చల పురుగు ఆశిస్తుందనిరైతులు ఎప్పటికప్పుడు పంటలను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని అలాగే వ్యవసాయ అధికారులసూచనలు పాటించి వారి సలహాల తో పంటలను కాపాడుకుని అధిక దిగుబడులు పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో ఏవో నరేందర్, ఏఈవో ఫకృద్దీన్, రైతులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన పరికరాలు సిద్ధం...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్ 4 లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన వైద్య పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ పరికరాలను వినియోగించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం అవుతున్న కంటి శస్త్ర చికిత్స విభాగాన్ని కలెక్టర్ పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేసి కంటే శస్త్ర చికిత్స విభాగాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కంటి చికిత్స విభాగంలో కలెక్టర్ 7 లక్షల రూపాయలు ఖర్చు చేసి అవసరమైన పరికరాల కొనుగోలు చేశారు.జిల్లా ఆస్పత్రిలోని డెంటల్ ఓపి పరిశీలించిన కలెక్టర్ డెంటల్ విభాగంలో 2 లక్షలతో కొనుగోలు చేసిన పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. డెంటల్ ఫీలింగ్ సేవలు ప్రారంభించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేస్తూ వైద్యులను ప్రశంసించారు. ఆస్పత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు డెంటల్ కంటి శస్త్ర చికిత్స డాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి



కుట్టుమిషన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 18/09

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొత్తగా సింగారంలో బుధవారంమహిళలు స్వశక్తితో ఎదగాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ మరియు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి వారి సౌజన్యంతో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న గ్రామంలోని మహిళలకు సర్టిఫికెట్స్ మరియు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మహిళలకు సర్టిఫికెట్స్ తో పాటు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు మహిళల సంక్షేమం కొరకు ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# గ్రామీణ ఓటర్ జాబితా రూపకల్పనలో సహకరించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు.బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. సెప్టెంబర్ 19న మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రామీణ ఓటర్ జాబితా పై సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితాలో ఉన్న అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదుకు సెప్టెంబర్ 21 వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఒక కుటుంబంలోని సభ్యులందరికీ ఒకే వార్డులో ఓట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితా పకడ్బందీగా తయారు చేసేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటర్ జాబితా రూపకల్పన పై క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర భూచయ్య, సిపిఐ పార్టీ ప్రతినిధి టి. సదానందం, తెదేపా పార్టీ జిల్లా అధ్యక్షులు ఎ.తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశి భూషణ్, భారాసా పార్టీ ప్రతినిధి ఉప్పు రాజ్ కుమార్, భాజాపా పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పి.సంపత్ రావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ముత్యం రావు, బీఎస్పీ పార్టీ ప్రతినిధులు శారద రాజ నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ రామగుండం ఇన్చార్జి ఆశ్ పాషా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు వినతి పత్రం అందజేసిన, ములుగు జిల్లా రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు సెప్టెంబర్ 18: తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో గౌరవ మంత్రి కి తెలంగాణ రాష్ట్రంలోని పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, రెండు లక్షల లోపు రుణాలు అన్నింటిని, పానీ నకల్ ద్వారా తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని, లవాన్ పట్టా, ప్రభుత్వ భూములకు పంట రుణాలు ఇవ్వాలని, అటవీ హక్కుల పత్రాలు 2005 పురం నుండి గిరిజన ఇతరులు సాగు చేసుకుంటున్న గిరిజననేత రైతులు అందరికీ అటవీ హక్కుల పత్రాలు ఇవ్వాలని, రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా ఆధ్వర్యంలో, రైతు సంఘం బృందం మంత్రి వర్యుల క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మామిడి నటరాజ్, దేవి రెడ్డి వెంకటస్వామి రెడ్డి, పోరిక వెంకట్రాం, తోట శాంతమ్మ, కొయ్యడ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణా గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టి ఎస్ యుటిఎఫ్ , జేఏసి గురుకుల సంయుక్తంగా నిర్ణయించిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం 1022 గురుకుల పాఠశాలలో అధ్యాపక, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టి ఎస్ యుటిఎఫ్ మైనారిటీ గురుకుల విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్ పయ్యావుల మాట్లాడుతూగురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచాలని,అశాస్త్రీయం గా ఉన్న టైంలి టేబుల్ విద్యార్థుల పై ,ఉపాధ్యాయుల పై ఒత్తిడి పెంచుతోంది అని, మహిళ ఉపాధ్యాయులు రోజు రాత్రి 9గంటల వరకు పనిచేయించడం హేయమైన విధానం అని రాష్ట్రం లో ఏ ప్రభుత్వఉద్యోగి రాత్రి 9 గంటల వరకు పనిచేసేస్తున్నారు? 36 గంటలు నిరవధికంగా ఏ ప్రభుత్వ శాఖ ఉద్యోగులు పనిచేస్తున్నారో తెలపాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఈ టైం టేబుల్ వెంటనే మార్చాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి విముక్తి కలిపించాలని,010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని. గురుకులాల్లో అదనపు పనులకు ట్యూటర్స్,కేర్ టేకేర్స్,వార్డెన్లు నియమాకలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిరసన కార్యక్రమాలు ఉద్యమం గా మారుతుందని 50,000 మంది ఉద్యోగుల ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొంటారని హెచ్చరించారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన వాడాల కృష్ణవేణి

(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 18: నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి :షేక్ షాకీర్:



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగాఎంపికైన అనుముల మండలం తిమ్మాపురం గ్రామ ఉపాధ్యాయురాలు వాడాల కృష్ణవేణి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మెమోంటో ఇచ్చి,శాలువా కప్పి సన్మానించారు

## జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కే అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 18: ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రకటించారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారు. వివిధ పత్రికల్లో, మీడియాలో పనిచేసిన రమణ ప్రస్తుతం మన తెలంగాణ దినపత్రిక ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగు తున్నారు. తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ పెద్దలకు రమణ కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకుని సంఘం అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# బచ్చన్నపేటలో దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం





జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు బచ్చున్నపేటలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే, శివసేన ఎమ్మెల్యే దిష్టిబొమ్మలను పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి దగ్ధం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బహిరంగంగా మాట్లాడినా కూడా ఇప్పటివరకు





బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు అన్నారు. ప్రధాన మంత్రి మోడీ కానీ, హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదు .మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ కూడా చేసిన అనుచిత ఆలోచన లేని వ్యాఖ్యలు రాహుల్ గాంధీ నాలుక నరికి తీసుకు వచ్చిన వారికి 11 లక్షలు బహుమతి ఇస్తామని ప్రకటించడం ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి.ఈ విషయాలపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేయాలని పిలుపు నిచ్చింది. అందుకు చౌరస్తాలో దిష్టి బొమ్మలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. ఇలాగే మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కచితంగా గుణపాఠం చెప్తామని, వారి పై వారి పార్టీ అధిష్టానం తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా బాలకిషన్ గౌడ్, ఆముదాల మల్లారెడ్డి, జిల్లెల దయాకర్ రెడ్డి,దాచేపల్లి రాజయ్య ,నిమ్మ కరుణాకర్ రెడ్డి, గుర్రపు బాలరాజు,గంధమల్ల కిష్టయ్య, దిడిగా రమేష్, నీల రమేష్, అల్వాల రమేష్, గుర్రాకుల రవి, నీల మల్లేశం, సందెల రాములు తదితరులు పాల్గొన్నారు.